# ఢిల్లీకి సీఎం



## కేంద్రమంత్రులతో చర్చించే అంశాలివే



**హైదరాబాద్, మార్చ్ 3, నవభూమి ప్రతినిధి–** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఇవాళ(సోమవారం) ఉదయం ఉదయం 10గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఢిల్లీకి వెళ్లారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంట మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారు. పలువురు కేంద్ర మంత్రులను వారు కలవనున్నారు. ఈరోజు మధ్యాహ్నం 3:30 గంటలకు కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అవుతారు. కృష్ణా నీటి కేటాయింపులు, సమ్మక్క సాగర్‌కు ఎన్‌వోసీ, సీతారామతో సహా తెలంగాణలో ఉన్న పలు ప్రాజెక్టులకు అనుమతులపై కేంద్ర మంత్రితో చర్చించనున్నారు. అలాగే కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో భేటీకానున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ రోజు ఢిల్లీ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలిసే అవకాశం ఉంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చించే ఛాన్స్ ఉంది. ఇవాళ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన విషయం తెలిసిందే. ఈ నెల పది వరకు నామినేషన్లకు గడువు ఉంది. దీంతో అభ్యర్థుల ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి ఫోకస్ పెట్టారు. ఎమ్మెల్సీ ఎవరెవరికి, ఏ సామాజిక వర్గానికి ఇస్తే బాగుంటుందని అంశంపై చర్చించే అవకాశం ఉంది. మార్చి 20వ తేదీన ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరగనుంది.

తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాజస్థాన్‌కు ఇవాళ వెళ్లారు. ఉదయం 9:30గంటలకు శంషాబాద్ నుంచి జైపూర్‌కు పయనమయ్యారు. సాయంత్రం 4గంటలకు సింగరేణి కాలరీస్, రాజస్థాన్ విద్యుత్ నిగం లిమిటెడ్ మధ్య ఎంవోయూ కుదుర్చుకోనున్నారు. రాజస్థాన్ సీఎం, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమక్షంలో విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్ట్ కోసం ఒప్పందం చేసుకోనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు సికర్ జిల్లా కత్తూ శ్యామ్‌జీ ఆలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పూజలు చేయనున్నారు.

**ఏపీ ప్రభుత్వంపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు**

కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. అనంతరం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కార్యాలయం వెలుపల సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క – సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు. గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ప్రాజెక్టులకు, శాశ్వత కేటాయింపులు జరిగిన తర్వాతే నికర జలాలు ఉన్నాయనేది లెక్క తేలుతుందని ఆయన వివరించారు. తెలంగాణలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాత ఇతర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇక నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి ఆంధ్రప్రదేశ్ తీసుకు వెళ్తున్న అధిక జలాలను ఆపాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను తాము కోరామన్నారు. కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకొని ఈ అన్యాయాన్ని ఆపాలని ఆయనకు విజ్ఞప్తి చేశామన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు తాము అభ్యంతరం చేప్పామని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై ఏపీ నుంచి ఎటువంటి నివేదిక రాలేదని.. ఈ అంశంలో తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణకు అధిక నీరు ఇచ్చేలా సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సారక్క, సీతారామ సాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతోపాటు నిధులు సైతం ఇవ్వాలని తాము అడిగాని వివరించార అలాగే కృష్ణా నదిలో శ్రీశైలం, నాగార్జున సాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో టెలీ మెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అవసరమైతే.. టెలీమెట్రీల కోసం తెలంగాణ, ఆంధ్రా వాటా ఖర్చు సైతం తామే భరిస్తామని కేంద్రానికి స్పష్టం చేశామని వివరించారు. తమ ఈ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారన్నారు.

మరోవైపు ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నుంచి తెలంగాణకు 50 ఏళ్ల పాటు దీర్ఘకాలిక వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరామన్నారు. అలాగే మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టులపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నుంచి త్వరగా నివేదిక అందేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అయితే తెలంగాణ జల వనరుల విషయంలో కేంద్రం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, తాను.. బలమైన వాదనలు వినిపించామని తెలిపారు. కృష్ణా జలాల వివాదంలో రోజు వారీగా కేంద్రం జోక్యం చేసుకుంటుందని హామీ ఇచ్చిందని చెప్పారు. అదే విధంగా దీర్ఘకాలికంగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని కోరాన్నారు. తుమ్మిడిహట్టి సమీపంలో గతంలో కాంగ్రెస్ ప్రతిపాదించి పనులు మొదలు పెట్టనున్నామన్నారు. ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు విషయంలో కూడా కేంద్రంతో చర్చించామన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి భూసేకరణ విషయంలో సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు వివరించారు.




# నవభూమి హైదరాబాద్

04 మార్చి ,2025 మంగళవారం|పేజీలు:9

www.epaper.navabhoomi.in




# ఎస్‌ఎల్బీసీ సొరంగమార్గంలో వేగంగా సహాయక చర్యలు





**హైదరాబాద్, మార్చ్ 3, నవభూమి ప్రతినిధి–** కన్వేయర్ బెల్ట్ పనులు వేగవంతం, సహాయక బృందాల అధికారులతో సమీక్ష, ఎస్ ఎల్ బి సి ప్రమాద ప్రదేశంలో ఉన్న మట్టిని తొలగించేందుకు కన్వేయర్ బెల్టు పనులను వేగవంతం చేసినట్లు వివరించారు . సోమవారం ,ఎస్ ఎల్ బి సి టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ లో పాలు పంచుకుంటున్న బృందాల అధికారులతో డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, టన్నెల్ ఇన్ లెట్ ఆఫీస్ వద్ద సమీక్ష సమావేశం నిర్వహించారు.

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టు (ఎస్‌ఎల్బీసీ)లో సొరంగం లో జరుగుతున్న సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మెనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, టీఎస్‌ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఆలీ,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్డీఆర్ఎఫ్ అధికారి ప్రసన్న, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎస్డీఆర్ఎఫ్ అధికారి, ఫైర్ సర్వీసెస్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కన్వేయర్ బెల్ట్ మరమ్మత్తు పనులు వేగవంతం చేసి ఎస్‌ఎల్బీసీ ప్రమాద ప్రదేశంలో ఉన్న మట్టిని తొలగించేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. డీ%–% వాటరింగ్ ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని, రెస్క్యూ ఆపరేషన్లో పాలుపంచుకుంటున్న బృందాల అధికారులతో డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ ప్రమాద ప్రదేశంలో జరుగుతున్న సహాయక చర్యలకు ఎదురవుతున్న సమస్యలపై విశ్లేషించారు. సహాయక చర్యల్లో పాల్గొంటున్న 12 సంస్థలకు సంబంధించిన బృందాలతో అధికారులు సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ , చేపట్టాల్సిన చర్యలపై ప్రత్యేక అధికారులతో సలహాలు, సూచనలు తీసుకుంటూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రత్యేక నిపుణుల పర్యవేక్షణలో సొరంగం లో మట్టి, బురద, కాంక్రీట్ శిథిలాలను తొలగించేందుకు అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినయోగించడానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్‌ఎల్బీసీ సొరంగంలోకి మీద నుంచి, ఇరువైపుల నుంచి నీరు రాకుండా... అలాగే సొరంగంలో ఇప్పటికే నిలువ ఉన్న నీటిని తొలగించే ప్రక్రియను వేగవంతం చేశారు. దీనికోసం ప్రత్యేకంగా యంత్రాలు నిరంతరం పని చేస్తున్నాయని అధికారులు వివరించారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

## విశాల్ గౌడ్‌ను సన్మానించిన మహా రాష్ట్ర కుల సమాజ్ సేవా మండలి



**కుత్బుల్లాపూర్– మార్చి 3:(నవభూమి ప్రతినిధి),** గత15 సంవత్సరాల నుండి పేద ప్రజలకు విశిష్ట సేవలను అందించినందుకు కె.పి.విశాల్ గౌడ్ కి ఇంటర్నేషనల్ ఎక్సెలెన్స్ అవార్డ్ లండన్యుకేతోపురస్కరిచ్చినందుకు, మహారాష్ట్ర గౌడ కుల సమాజ్ సేవా సంఘ్ విదర్భ గౌడ కుల సమాజ సేవ మండలి వారు నాగపూర్ పట్టణంలో మహారాష్ట్రలోని 36 జిల్లాల నుంచి విచ్చేసిన సుమారు 2000 మంది గౌడ కులస్తుల సమక్షంలో కె.పి.విశాల్ గౌడ్ ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తూ ఉంటానన్నారు, గతంలో లాగానే సమాజసేవకు ముందుంటానన్నారు, నిరుపేదలకు కంటి పరీక్షలు, కంటి ఆపరేషన్లు,కంటి అద్దాలను అందించడం జరిగిందన్నారు, కరోనా సమయంలో పేద ప్రజలకు అండగా నిలిచామన్నారు, నీటి ఎద్దడితో అలమటిస్తున్న పలు బస్తీలా, కాలనీలా ప్రజలకు నీటి బోర్ లను వేయించి, నీటి సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిలివర్ ప్రెసిడెంట్ నారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు శ్రీ నిరంజన్ గౌడ్, చీఫ్ సెక్రటరీ శ్రీ మల్లేశం గౌడ్, నాం లివార్ ట్రెజరర్శ్రీ కృష్ణ గౌడ్, నాగపూర్ గౌడ సంఘ అధ్యక్షులు శ్రీ వినోద్ కోయడ్వార్, హెూల్ గిల్ వార్ అడిషనల్ సెక్రెటరీ శ్రీ కైలాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి ఈటల రాజేందర్‌కు టియుడబ్ల్యూజే రాష్ట్ర మేడ్చల్ జిల్లా డైరీని అందజేసిన, జిల్లా ప్రతినిధులు



**మేడ్చల్ – మార్చి3: (నవభూమి ప్రతినిధి)–** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా టియుడబ్ల్యూజే అధ్యక్ష, కార్యదర్శులు గడ్డమీది బాలరాజు, దొంతుల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కి టీయూడబ్ల్యూజే, రాష్ట్ర , మేడ్చల్ జిల్లా డైరీ ని అందజేసిన జిల్లా యూనియన్ ప్రతినిధులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ మల్కయ్య, హరినాథ్, జిల్లా కమిటీ సభ్యులు , మల్లారెడ్డి, విజయ్,ఏవి శ్రీధర్ రావు, గంగరాజు, భూపాల్, రవి, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు పల్ల మహేందర్రెడ్డి, కూకుట్ల నరోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలసిన యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల నరేష్ బాబు

**అన్నపురెడ్డిపల్లి మార్చి3 నవభూమి:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన సీతరామ ప్రాజెక్ట్ కెనాల్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, అశ్వారావుపేట నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ తో కలసి సోమవారం నాడు పూసుగూడెం, కమలాపురం పంప్ హౌస్ ప్రారంభించారు. రైతులు నీళ్లు లేక అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని, వ్యవసాయ భూములు, పంట పొలాలు ఎండిపో తున్నాయని త్వరగా సీతరామ ప్రాజెక్ట్ కాలువ ద్వారా నీళ్లు అందిస్తామని రైతులు ఎవ్వరు ఆందోళన చెందోదని తెలిపారు. అన్నపురెడ్డిపల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల నరేష్ బాబు మండలంలో పలువురు రైతులు ఋణ మాఫీ అర్హత ఉండి కూడా ఋణ మాఫీ రాలేదు అని వారందరికీ ఋణ మాఫీ అయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా శామీర్‌పేట శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం

- **స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పలువురు నేతలు**
- **పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**శామీర్‌పేట, మార్చి 03 (నవభూమి ప్రతినిధి) :** శామీర్‌పేట శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం, జాతర కార్యక్రమం పెద్ద గొల్ల యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం, అగ్నిగుండాలు, బోనాలు, ఒడి బియ్యం సమర్పణ జరిపారు. ఆలయం వద్ద భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. స్వామివారి కల్యాణోత్సవం కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒగ్గు కథ మరియు ఎల్లమ్మ, గాలి పోచమ్మ, శ్రీ సౌడమ్మ, మంద పోచమ్మ, కొండ పోచమ్మ అమ్మవార్లకు బోనాలు సమర్పణ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ చైర్మన్ చీర్ల శ్రీను, కోశాధికారి చీర్ల దర్శన్, పెద్దగొల్ల బత్తుల సత్తయ్య, బండారి మామిండ్ల రాజు, నర్ల బాలయ్య, శ్రీరాముల నర్సయ్య, మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, సొసైటీ వైస్ చైర్మన్ మ్యాకల ఐలయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి మ్యాకల మహేందర్ యాదవ్, మ్యాకల కుమార్, నర్ల రమేష్, రాములు, మ్యాకల యాదగిరి, క్యాతం నరసింహ, ఎంపీ ఈటెల రాజేందర్ వెంట బీజేపీ నాయకులు విలాసాగరం సుదర్శన్, జిమ్ శివ, బోయిని రాజు, దేశం శివ, మాదాసు శ్రీకాంత్ నేత, దుర్గారావు, బత్తిని రామచందర్, తదితరులు ఉన్నారు. స్వామివారి కల్యాణోత్సవంలో కమిటీ సభ్యులు, యాదవ సంఘం కులస్తులు, భక్తులు పాల్గొన్నారు









# సిఐటియులో చేరిన సెంట్రింగ్ కార్మికులు

**కుత్బుల్లాపూర్ – మార్చి3(నవభూమి ప్రతినిధి)** కార్మికుల హక్కుల కోసం కార్మిక చట్టాల అమలు కోసం పోరాడేది సిఐటియు సంఘమే కీలు కానీ లక్ష్మణ్కుత్బుల్లాపూర్ మండలం వివిధ బస్తీలలోని సెంట్రింగ్ కార్మికులు సిఐటియు షాపూర్ నగర్ కార్యాలయంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్ సమక్షంలో సీఐటీయూ లో చేరిక

ఈ కార్యక్రమంలో కీలుకానీ లక్ష్మణ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండల పరిధిలో సెంట్రింగ్ కార్మికులు సిఐటియు నాయకత్వం మీద ఉన్న నమ్మకంతో సంఘంలో చేరడం జరిగిందని సెంట్రింగ్ కార్మికులకు గుత్తేదారుల నుంచి గాని బిల్డర్స్ నుంచి గాని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సిఐటియు సంఘం వాళ్లకు అండగా ఉంటుందని వాళ్ళ సమస్య పరిష్కారంలో భాగస్వామ్యం అవుతామని, ఇప్పటికే, భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుల విషయంలో పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించి ప్రమాదం జరిగిన కార్మికులకు నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుందని భవన నిర్మాణ కార్మికులకు పేరుకే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వడంతోనే అధికారులు చేతులు దులిపేసుకున్నారని భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు గుర్తింపు కార్డులు ఉన్న ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు మొత్తం కూడా దళారులమయమైందని నిరక్షరాస్యులైన భవన నిర్మాణ కార్మికులను దళారులు, సంక్షేమ బోర్డు అధికారులు దోపిడీ చేస్తున్నారని వందల కోట్ల రూపాయలు కార్మికుల సంక్షేమం కోసం కాకుండా ప్రభుత్వ అవసరాలకు వాడుకుంటు నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు మొండి చేయి చూపిస్తున్నారని పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు సంవత్సరాలు గడిచిన పరిహారం అందడం లేదని ఏదైనా ఒకరిద్దరికి వచ్చిన డబ్బుల్లో నుంచి దళారులకే సగం పోతున్నాయని మరణించిన కార్మికుడి కుటుంబానికి సగం డబ్బులు వస్తున్నాయని వెంటనే ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఇల్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ కార్మిక సంఘం నాయకులు కృష్ణ, మధు, దిగంబర్, చంద్రకాంత్, దీపక్, మారుతి, కిషోర్, రవి, కరీం, రోషన్, సుధా, సతీష్ తదితరులు పాల్గొన్నారు



# ఎల్ఆర్ఎస్‌లో 25రాయితీని సద్వినియోగ పర్చుకోవాలి: కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్






**కుత్బుల్లాపూర్ - మార్చి 3:(నవభూమి ప్రతినిధి)** అన్థరైజ్డ్ లేఅవుట్ల యందలి ప్లాట్లు అనాథరైజ్డ్ లేఔట్లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31 2025 లోగా క్రమబద్ధీకరించి ఫీజు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని ప్రభుత్వం జీవో నెం.28 తేదీ. 20.02.2025 జారీ చేసిందని మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపినారు.మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనదని దరఖాస్తుదారులకు ఏమైనా సందేహాలు ఉంటే ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ లో తెలియజేసి తమ సందేహాలను నివృత్తి చేసుకొనగలరని తెలుపుతూ ప్రభుత్వం ప్రకటించిన ఎల్ఆర్ఎస్ లో 25% రాయితీ సద్వినియోగం చేసుకోవాలని కోరినారు.

# హాయత్ నగర్‌లో ఘనంగా భద్రకాళి కలెక్షన్స్ ప్రారంభోత్సవం




**ఎల్‌బి నగర్ మార్చి03 (నవభూమి ప్రతినిది)-** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హయత్ నగర్ పాత రోడ్డులో ఎస్వీ ఎస్ ఫంక్షన్ హాల్ ప్రక్కన సోమవారం రోజు భద్రకాళి కలెక్షన్స్ షాపును ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా భద్రకాళీ కలెక్షన్స్ నిర్వాహకులు ఎం.గోపీనాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించి షాపును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హయత్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యతతో కూడిన శారీస్, కలెక్షన్స్,డ్రెస్ మెటీరియల్స్,పలు డిజైన్లలో అందరి అభిరుచికి తగ్గట్లుగా అందుబాటు ధరల్లో అందించేందుకు ఎలాంటి లాభా పేక్ష లేకుండా కస్టమర్లకు నాణ్యతతో కూడిన సేవలు అందించాలని లక్ష్యంతో ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని హయత్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీమతి విజయ రాణి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ నాయకుని పరామర్శించిన దొండపాటి

**జూలూరుపాడు, మార్చి 03 (నవభూమి ప్రతినిధి)-** మండల పరిధిలోని సూరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ ధర్మ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు (వాసు) సోమవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణనకు మద్దతు

**హైదరాబాద్, మార్చ్ 3, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణనకు మద్దతు ఇస్తున్నామని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చౌదరి శంకర్ ముదిరాజ్ అన్నారు హైదరాబాదులోని సోమాజిగూడ కూడా ప్రెస్ క్లబ్ లో రాష్ట్రంలోని వివిధ రాష్ట్ర సంఘాల అధ్యక్షుడు బాధ్యులతో సోమవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చెప్పిన హామీ హామీను అమలు చేయాలని డిమాండ్ చేశారు జనాభా పరంగా దశబ్దల కాలంగా ఎక్కువ జనాభా ఉన్న నాటి నుండి నేటి వరకు సంఖ్యపరమైన అవకాశాలు దక్కలేదని విద్యా ఉద్యోగ రాజకీయ ప్రభుత్వ నామినేటి పదవులు దక్కగా నిరాశ నిప్పులో ముదిరాజు జాతి ఉందని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్తో పాటు 20 23 శాసనసభ ఎన్నికల అభయ అస్తమేమిటో ఫెస్టివల్ లో ముదిరాజులకు ఇచ్చిన హామీలతో పాటు తెలంగాణలో అత్యధికంగా జనం ఉన్నముదిరాజులకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని రెండు స్థానాలు కేటాయించాలని జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వంలో ఆరు రాష్ట్రస్థాయి చైర్మన్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు దశాబ్ద కాలంగా బీసీ కమిషన్ లో ముదిరాజులకు స్థానం లేక ఒక సభ్యులకు కూడా అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ముదిరాజ్లో ఆర్టిఏ కమిషన్ పదవి ఇవ్వాలని ఆయన కోరారు గంగపుత్రుల వల్ల ముదిరాజ్ రాజులకు కులానికి అన్యాయం జరిగిందని మత్స్య కార్పొరేషన్ లో చైర్మన్ ముదిరాజులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు సలేంద్ర శివయ్య ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులకు కార్పొరేషన్ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ముదిరాజులను బీసీ డీ గ్రూప్ నుండి ఏ గ్రూప్ లోనికి మార్చాలని ఆయన డిమాండ్ చేశారు 100 జెడ్పిటిసిలు 450 ఎంపీటీసీలు నాలుగు జిల్లా పరిషత్ చైర్మన్లు 90 ఎంపీపీలు కేటాయించాలని ఆయన కోరారు 2000 గ్రామాల్లో ముదిరాజులకు సర్పంచులు మద్దతుగా ఇవ్వాలని కోరారుఈ కార్యక్రమంలో ఉప్పరి నారాయణ ముదిరాజ్ గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ బర్ల బొమ్మ గాని రాజు ముదిరాజ్ వై శివ ముదిరాజ్ దారం యువరాజ్ ముదిరాజ్ పిట్ల నాగేష్ ముదిరాజ్ తెలంగాణ సంపత్ ముదిరాజ్ బొక్క శ్రీనివాస్ ముదిరాజ్ ఉప్పర బోయిన రజిత్ ముదిరాజ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు

# బైక్‌ను ఢీకొన్న కారు.. ప్రమాదంలో భర్త మృతి

■ భార్య పరిస్థితి విషమం.. కూతురికి గాయాలు









**ఇబ్రహీంపట్నం, మార్చి 3(నవభూమి ప్రతినిధి):** వేగంగా వచ్చిన కారు బైకును ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు.. నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామానికి చెందిన మైలారం జంగయ్య (27) అతని భార్య పిల్లలతో ఆగపల్లి నుండి ఇబ్రహీంపట్నం వైపు బైక్ (టీఎస్07హెచ్ జే3603)పై వస్తుండగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని గురునానక్ కాలేజ్ సమీపంలో సాగర్ హైవేపై నగరం నుండి అతివేగంగా వచ్చిన కారు (టీఎస్07హెచ్ వి0796) అదుపుతప్పి ఢీకొని సాగర్ రహదారి పక్కగా ఉన్న చెట్లపొదల్లోకి ఏడ్చుకెళ్ళింది. ఈ సంఘటనలో జంగయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. అతని కుమార్తె కు కాలు విరుగగా.. భార్య పార్వతమ్మ (26)కు తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ మదు తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

■ ఎంపీ ఈటల రాజేందర్

**మేడ్చల్ - మార్చి3:(నవభూమి ప్రతినిధి)-** ర్నలిస్టుల సంక్షేమానికి ధనవంతు కృషి చేస్తానని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ అన్నారు. నిరంతరం వార్తలు సేకరిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించే జర్నలిస్టుల సంక్షేమం బాధ్యత ప్రభుత్వంపై కూడా ఉందని ఆయన పూర్తి చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా టియుడబ్ల్యూజే అధ్యక్ష, కార్యదర్శులు గడ్డమీది బాలరాజు, దొంతుల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జర్నలిస్టు లు సోమవారం మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కి టీయూడబ్ల్యూజే, రాష్ట్ర , మేడ్చల్ జిల్లా డైరీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలోని జర్నలిస్టులందరి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యలను తాను పార్లమెంటులో కూడా లేవదీసిన విషయాన్ని గుర్తు చేశారు. మేడ్చల్ జిల్లాలోని జర్నలిస్టులందరితో తాను త్వరలోనే ప్రత్యేకంగా సమావేశం అవుతానని, అందుకు తగు ఏర్పాటు చేయాల్సిందిగా అక్కడే ఉన్న బిజెపి మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షుడు పి విక్రం రెడ్డినీ చూడాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు మల్కయ్య, హరినాథ్, జిల్లా కమిటీ సభ్యులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, విజయ్,ఏవి శ్రీధర్ రావు, గంగరాజు, రాజుగల్ల భూపాల్, క్యాతం రవి, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు పల్ల మహేందర్రెడ్డి, కూకుట్ల నరోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# సరూర్‌నగర్ స్టేడియంలో సుమన్ తల్వార్ లెజెండరీ కప్



**ఎల్బీనగర్ మార్చి02 నవభూమి ప్రతినిధి)–** సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం రోజు సుమన్ తల్వార్ లెజెండరీ కప్ 2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ నటులు సుమన్ తల్వార్ విచ్చేయగా తెలంగాణ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ ఇండియన్ షాటు ఖాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కరాటే పోటీల్లో విజయదుందుభి మోగించిన న విద్యార్థులకు సినీ నటులు సుమన్ తల్వారి చేతుల మీదుగా ట్రోఫీలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థినిలు మనోధైర్యాన్ని కోల్పోకుండా శారీరక దృఢత్వాన్ని కరాటే ద్వారా పెంపొందించుకోవడానికి మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందాలని ఆయన సూచించారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు తగిన గౌరవ మర్యాదలు అందించడంతో పాటు వారి ఆశయ సాధనకు కృషి చేస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉండాలి ,తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే రాజు, టోర్నమెంట్ డైరెక్టర్ షిహాన్ నరేందర్, ఎం నర్సింగ్ సన్ సాయి బ్లాక్ బెల్ట్, కే.సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో వంద శాతం ఇంటి టాక్స్ వసూలు చేయాలి



**అల్వాల్ , నవభూమి ప్రతినిధి ,మార్చ్ 3 :** అల్వాల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా అధికారులతో ప్రజా సమస్యలపై చర్చించారు. ఇంటి టాక్స్ ను వీలైనంత వసూలు చేయాలని ప్రజా సమస్యలపై స్పందించాలని అధికారులను ఆదేశించారు. సర్కిల్ కి సంబంధించి మౌలిక వసతులపై దృష్టి సారించాలని పెండింగ్లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఏఎంసి నరసింహారెడ్డి ఈ ఈ శ్రీకాంతి, అధికారులు పాల్గొన్నారు

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**టేకులపల్లి మార్చి 3 నవభూమి ప్రతినిధి:** అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం టేకులపల్లి తహసిల్దార్ నాగభవానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు నాయిని రాజు మాట్లాడుతూ ఫిబ్రవరి 23, 24 తారీఖుల్లో అకాల వర్షంతో చేతికొచ్చిన మొక్కజొన్న కింద పడిపోవటం, ఆరబోసిన మిర్చి తడిసి ముద్దయి పోవటం, ఇతర పంటలు కూడా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. వాటిని అంచనా వేసి, మొక్కజొన్న ఎకరాకు 30 వేల రూపాయలు, మిర్చి ఎకరాకు లక్ష రూపాయలు, ఇతర పంటలకు ఎకరాకు 20వేల రూపాయలు ఇవ్వాలని. రైతుల పంటలు తడిసిపోకుండా టార్పాలిన్ ఉచితంగా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు జరుపుల సుందర్, మండల నాయకులు ఏనుటి నాగయ్య, పంతులు, లింగ, సీతారాములు, కుక్క ముడి ప్రసాద్, గుగులోతు మదర్ తదితరులు పాల్గొన్నారు

# మామిడి సీజన్‌లో ఇబ్బందులు లేకుండా చూస్తాం

■ గడ్డి అన్నారం మార్కెట్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి







**అబ్దుల్లాపూర్ మెట్, మార్చి 3 (నవభూమి ప్రతినిధి):** మామిడి సీజన్ లో వర్తకులు, చిరు వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. బాటసింగారం పండ్ల మార్కెట్‌లో మామిడి దిగుమతుల నేపథ్యంలో సోమవారం మామిడి వ్యాపారస్తులు, సంబంధిత శాఖల అధికారులు, మార్కెట్ సిబ్బందితో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడి వ్యాపారులు సీజన్‌లో ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద మామిడి దిగుమతులు, ఎగుమతులు బాటసింగారం పండ్ల మార్కెట్ లో జరుగుతున్నాయని అన్నారు. ఈ సంవత్సరం ఎటువంటి సమస్యలు లేకుండా చూస్తామని అన్నారు. కనీస వసతులు కలిపిస్తామని, రైతులకు విశ్రాంతి, వైద్య సేవలు, ట్రాఫిక్,లా అండ్ ఆర్డర్ వంటి విషయంలో జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సీఐ అంజిరెడ్డి, ట్రాఫిక్ సీఐ గట్టుమల్లు, ఫైర్ స్టేషన్ సీఐ యాదగిరి, మార్కెట్ వైస్ చైర్మన్ బాస్కర చారి, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు

# వినికిడి సమస్యలపై అవగాహన పెంచుకోవాలి

■ మంత్రి కొండా సురేఖ

■ ప్రపంచ వినికిడి దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి





**హైదరాబాద్, 03 మార్చి ( నవభూమి ) :** నేటి ఆధునిక యుగంలో పెరుగుతున్న శబ్ద కాలుష్యం వల్ల వినికిడి సమస్య లు పెరుగుతున్నాయని, ముఖ్యంగా చిన్నారుల్లో ఈ సమస్య పెరుగుతుందని పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం నగరంలోని మా ఇ ఎన్ టీ ఆసుపత్రి లో ప్రపంచ వినికిడి దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి తండ్రులు చిన్నారుల పట్ల అప్రమత్తం గా ఉండాల్సిన అవసరం ఉందన్నారు, చిన్నతనంలోనే అప్రమత్తంగా ఉంటే భవిష్యత్తులో వినికిడి సమస్యలను అధిగమించవచ్చని సూచించారు. ప్రభుత్వం పేదలకు సహాయం చేసే సంస్థలకు అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మా ఈ ఎన్ టీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె ఆర్ మేఘనాథ్ మాట్లాడుతూ వినికిడి లోపం, వినికిడి సమస్యలపై ప్రజల్లో అవగహన కల్పించడానికి మా ఈ ఎన్ టీ ఆసుపత్రి ప్రతి యేటా ప్రపంచ వినికిడి దినోత్సవన్నీ ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు. మా ఇ ఎన్ టీ లో ఇప్పటివరకు 700 కాక్లియర్ ఇ%శీ%ప్లాంట్ చికిత్సలు విజయవంతంగా చేశామని అన్నారు. వినికిడి లోపాన్ని అరికట్టేందుకే ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలియజేశారు.

ముందుగా గుర్తిస్తే వినికిడి లోపాన్ని సమూలంగా అరికట్టవచ్చు అని అన్నారు మా ఇ ఎన్ టీ లో రెండు సంవత్సరాలు నిండిన పిల్లలందరికీ ఉచితంగా వినికిడి పరీక్షలు చేస్తున్నామని ఆయన వివరించారు.

మా ఇ ఎన్ టి హాస్పిటల్ చైర్మన్ సునీత జీ కుమార్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని నాలుగు వేల శిశువులకు ఉచిత వినికిడి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. పిల్లల్లో ముందుగానే వినికిడి సమస్యను గుర్తించడం ఉత్తమం అని అన్నారు కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలలో ఎటువంటి వైఫల్యాలు లేని ఆసుపత్రి మా ఇ ఎన్ టి హాస్పిటల్ అని అన్నారు ఇ కార్యక్రమంలో డాక్టర్ సుజిత రెడ్డి,డాక్టర్ ముర్తుజా డాక్టర్ లక్షిత్, ప్రముఖ ఆడియాలజిస్ట్ వికాస్ నేతృత్వంలోని రీహాబిలిటేషన్ బృందం పాల్గొన్నారు.

# ఆదర్శ్ మహిళా ఛారిటబుల్ ట్రస్ట్ దశాబ్ది వార్షికోత్సవ వేడుకలు





**కుత్బుల్లాపూర్ – మా ర్చి3:(నవభూమి ప్రతినిధి)** మార్చి 8వ తేదీన నిజాంపేట్ సప్తపది గార్డెన్స్ లో ట్రస్ట్ పదవ వార్షికోత్సవం సందర్భంగా మహిళా దినోత్సవ కార్యక్రమాన్నిర్వహిస్తున్నామని, 10 రంగాలకు చెందిన మహిళలకు ఉత్తమ మహిళా పురస్కారం అందిస్తున్నామని ట్రస్ట్ ఫౌండర్ చైర్ పర్సన్ నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి రాధ తెలియజేశారు. మహిళలను అలరించే ఆటలు, పాటలు, గాలతంబోలా గేమ్ షో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ని నిజాంపేట్ మాజీ సర్పంచ్ ఎన్ ఎం సి మాజీ కార్పొరేటర్ కొలన్తేజశ్రీనివాస్రెడ్డిచేతులఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎం పద్మ, మీరాబాయి, పి శశికళ, సరిత, వీణ , స్రవంతి, రాధిక, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## సుమన్ తల్వార్‌కు లెజెండరీ కప్ అందజేత



**ఎల్బీనగర్ మార్చి02 నవభూమి (ప్రతినిధి)–** సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం రోజు సుమన్ తల్వార్ లెజెండరీ కప్ 2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ నటులు సుమన్ తల్వార్ విచ్చేయగా తెలంగాణ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ ఇండియన్ షాటు ఖాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కరాటే పోటీల్లో విజయదుందుభి మోగించిన న విద్యార్థులకు సినీ నటులు సుమన్ తల్వారి చేతుల మీదుగా ట్రోపీలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థినిలు మనోధైర్యాన్ని కోల్పోకుండా శారీరక దృఢత్వాన్ని కరాటే ద్వారా పెంపొందించుకోవడానికి మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందాలని ఆయన సూచించారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు తగిన గౌరవ మార్యాదలు అందించడంతో పాటు వారి ఆశయ సాధనకు కృషి చేస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉండాలి ,తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే రాజు, టోర్నమెంట్ డైరెక్టర్ షిహాన్ నరేందర్, ఎం నర్సింగ్ సన్ సాయి బ్లాక్ బెల్ట్, కే.సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌కు ఆత్మీయ ఆహ్వానం





**కుత్బుల్లాపూర్ – మార్చి 3:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు తమ అభిమాన నేత, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానిస్తూ ఆత్మీయ ఆహ్వాన పత్రికలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

## నాలాలపై అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న కుత్బుల్లాపూర్ జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు

**■ ఆకుల సతీష్**

**కుత్బుల్లాపూర్– మార్చి 3: (నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ పరిధిలో జీడిమెట్లలో ఫాక్స్ సాగర్ నాలా చింతల్ శ్రీనివాస్ నగర్ కాలనీలో నాలా ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం పై క్రిమినల్ కేసులు నమోదు చేయకుండా నిర్మాణాలు పూర్తి కావడంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది, ఈ సందర్భంగాఆకుల సతీష్ మాట్లాడుతూకుత్బుల్లాపూర్ సర్కిల్ నందు సర్వే నెంబర్ 229–233, ప్లాట్ నెంబర్ 1/%జూ,22/జూ% గణేష్ నగర్, జీడిమెట్ల నందు %టశీఇ ఖిస్త్రుతీ% నాలా అనుకోని గతంలో జిహెచ్ఎంసి నుంచి సరైన ఎల్ఆర్ఎస్ అనుమతులు లేకుండా మ

ఇరిగేషన్ ఎన్ఓసి లేకుండా అనుమతులు పొందడంపై(3/%జ%25/18066/2019) మరియు ఆగస్టు 2023 ఈ అక్రమ నిర్మాణాన్ని జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేసిన, అనుమతులు రద్దు చేసిన (%ాతీ.అశీ:40333/+ఎవీజ%/9170/2024)సీజ్ తొలగించి దర్జాగా నిర్మాణం పూర్తి చేసుకోవడానికి టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తూ, 2019లో అనుమతులు తీసుకొని 2024లో పనులు ప్రారంభం బహు విడ్డూరం, టౌన్ ప్లానింగ్ అధికారులు (3)కోర్టు ఉత్తర్వులు అంటూ నాలపై అక్రమ నిర్మాణదారుడికి సహకరించి నిర్మాణం పూర్తయ్యే విధంగా చూడడమే కాకుండా, పలుమార్లు ఫిర్యాదు చేసిన కనీసం పోలీస్ కేసు కూడా నమోదు చేయకపోవడం చూస్తేనే అక్రమ నిర్మాణాలు మరియు నాలాల కబ్జాలపై జిహెచ్ఎంసి అధికారులకి చిత్తశుద్ధి లేదని అర్థమవుతుంది. ఎన్వోసీలు పొందకుండానే నిర్మాణం పూర్తి చేసుకోవడమే కాకుండా బిల్డింగ్ ని కమర్షియల్ షాపులకి కిరాయి ఇవ్వడానికి టలేట్ బోర్డు పెట్టడం చూస్తేనే కుత్బుల్లాపూర్ జిహెచ్ఎంసి అధికారుల పనితనం అర్థమవుతుందని ఇప్పటికైనా సహకరించిన టౌన్ ప్లానింగ్ అధికారులపై మరియు అలా ఆక్రమించి అనుమతులు రద్దు చేసిన, బిల్డింగ్ సీల్ తొలగించి అక్రమ బిల్డింగ్ నిర్మాణదారుడు పై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిప్యూటీ కమిషనర్ నరసింహనీ డిమాండ్ చేశారు.











జీడిమెట్ల నాలాపై శ్రీనివాస్ నగర్ కాలనీ, చింతల్ నందు నాలా ఆక్రమించుకొని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణంపై పలుమార్లు ఫిర్యాదు చేసిన నిర్మాణం పూర్తి కావడమే కాకుండా నామమాత్రంగా బిల్డింగ్ సీజ్ చేసి నోటీసులు సీన్ తొలగించి నిర్మాణం పూర్తి చేసిన కనీసం పోలీస్ కేసు కూడా నమోదు చేయలేరు.. ఈ విధంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ జిహెచ్ఎంసి అధికారులు నాలాల ఆక్రమణ కూడా అనుమతులు ఇవ్వడం ఫిర్యాదులు రాగనే నామమాత్రంగా నోటీసులు ఇవ్వడం సీజ్ చేయడం తర్వాత సీన్ తొలగించుకొని దర్జాగా అక్రమ నిర్మాణదారులు నిర్మాణాలు పూర్తి చేయడం జరుగుతుంది. ఇప్పటికైనా నాలాల పై అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి ,చందు, ఈశ్వర్ రెడ్డి, శ్యాం కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్లాట్లు లే అవుట్స్‌ను ఎల్ఆర్ఎస్ పథకంతో క్రమబద్ధీకరణ చేసుకోండి

**■ కమిషనర్ ఎ. నాగమణి**

**దమ్మాయిగూడ,మార్చి3,(నవభూమి న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు అనధికార లే అవుట్ లో ఉన్న ప్లాట్లు లే అవుట్ క్రమబద్ధీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి కల్పించిన ఎల్ ఆర్ ఎస్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎల్ ఆర్ ఎస్ పతాకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు గత 2020లో స్వీకరించిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను మార్చి 31 2025 వరకు క్రమ బద్ధీకరించుకుంటే ఫీజు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని తెలిపారు. దీనికి సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం జివో 28ని జారీ చేసిందన్నారు. ఫీజు చెల్లించేందుకు మున్సిపల్ కార్యాలయంలో ఎల్ ఆర్ ఎస్ సహాయ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని కమిషనర్ తెలిపారు. సెలవు దినాల్లో కూడా ఈ సేవలు వినియోగించుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు దానికి ఏమైనా సందేహాలు ఉంటే ఎల్ ఆర్ ఎస్ సహాయ విభాగం ద్వారా తెలుసుకోవచ్చు అని తెలియజేసారు.



ఆన్ లైన్ సదుపాయం లేని వారు పేమెంట్ పై అవగాహన లేనివారు ఎల్ ఆర్ ఎస్ సహాయ విభాగం ద్వారా ఆన్ లైన్ ఫీజు చెల్లించు కోవచ్చని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి తెలిపారు

## ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**■ జోనల్ కమిషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి–నవభూమి ప్రతినిధి మార్చి 3:** శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జోనల్ కార్యాలయంతో పాటు శేరిలింగంపల్లి, చందానగర్, యూసుఫ్ గూడ, పటాన్ చెరు సర్కిళ్ల అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. మొత్తం 22 వినతులు అధికారులకు అందాయి. ఇందులో జోనల్ కార్యాలయంలో 3, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 12, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 4, చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, పన్నుల విభాగాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యంత




ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయిలో యుద్ధప్రాతిపదికన పరిశీలించి చర్యలు తీసుకుని తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. చందానగర్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ పి.మోహన్ రెడ్డి ఆయా విభాగాల అధికారులతో ప్రజావాణిలో వినతులను స్వీకరించారు

## ప్రజా సంక్షేమానికి పెద్దపీట : కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్ - మార్చి3:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, పార్టీ ర కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం పెద్దపీట వేసిందాన్నారు. మహిళల అభ్యున్నతి కోసం మన ప్రభుత్వం అహర్నిశలుకృషిచేస్తుందాన్నారు..నియోజకవర్గంలో ఉన్న స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

## లౌడ్ స్పీకర్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

### - సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి



**శేరిలింగంపల్లి- నవభూమి ప్రతినిధి, మార్చి 3:** సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో లౌడ్ స్పీకర్లు ఉపయోగించడానికి దరఖాస్తు చేసుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి సూచించారు. లౌడ్ స్పీకర్ల వినియోగం, లైసెన్సింగ్ నియంత్రణ రూల్స్-1963 ప్రకారం లౌడ్ స్పీకర్లను ఉపయోగించడానికి, సరఫరా చేయడానికి లైసెన్స్ మంజూరుకు సంబంధించి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సోమవారం నుండి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఆహ్వానిస్తున్నామని తెలియచేశారు. లౌడ్ స్పీకర్లను ఉపయోగించడానికి, సరఫరా చేయడానికి లైసెన్స్ పొందాలనుకునే వారెవరైనా www.cyberabadpolice.gov.in ýñ<‘ %www.cyberabadpolice.gov.in సైట్‌ను సందర్శించి అన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సైబరాబాద్ కమీషనర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఆర్య వైశ్య సంఘం నూతన కార్యాలయ ప్రారంభం

**కూకట్‌పల్లి, మార్చి 03, (నవభూమి ప్రతినిధి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ లో సోమవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆర్య వైశ్య సంఘం నూతన కార్యాలయ గృహ ప్రవేశ కార్యక్రమానికి కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని ప్రారంభించారు. అనంతరం సంఘ కార్య వర్గ సభ్యులను ఆయన సన్మానించారు



## సింగరేణి - ఆర్‌వీయూఎన్‌ఎల్ ఆధ్వర్యంలో

# 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు

**హైదరాబాద్, మార్చ్ 3, నవ భూమి ప్రతినిధి-** ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ప్రభుత్వ సంస్థ) పజా సంబంధాల విభాగం, హైదరాబాద్ సింగరేణి - ఆర్ వీ యూ ఎన్ ఎల్ ఆధ్వర్యంలో 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు 1500 మెగావాట్ల సోలార్, 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ల ఏర్పాటు రాజస్థాన్ విద్యుత్ సంస్థ తో కలిసి సంయుక్తంగా ఏర్పాటు చేసేందుకు చరిత్రాత్మక ఒప్పందం రాష్ట్ర ప్రభుత్వం చొరవతో జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మ్ల

సమక్షంలో ఒప్పందాలపై సంతకాలు చరిత్రాత్మక ఒప్పందం, సింగరేణి విస్తరణలో గొప్ప ముందడుగు: డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క పరస్పర సహకారంతో మరిన్ని ప్రాజెక్టులు : రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ భజన్ లాల్ శర్మ వ్యయం, లాభాల్లో 74 శాతం సింగరేణి, 26 శాతంరాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ కు వాటా ఇతర రాష్ట్రాల్లో భారీ ప్రాజెక్టు తో జాతీయ స్థాయి కంపెనీగా సింగరేణికి గుర్తింపు సింగరేణి భవన్, మార్చి 03, 2025 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో మరో గొప్ప వ్యాపార విస్తరణకు నాంది పడింది. రాష్ట్ర ప్రభుత్వ చొరవతో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోని విద్యుత్ సంస్థతో కలిసి సంయుక్తంగా 3100 మెగావాట్ల సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందడుగు వేసింది. సోమవారం రాజస్థాన్ లోని జైపూర్ లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు, రాజస్థాన్ ఇంధన శాఖ మంత్రి శ్రీ హీరాలాల్ నగర్ సమక్షంలో సింగరేణి, రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ అధికారులు ఈ మేరకు కీలక ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టమని, త్వరలోనే ఇది కార్యాచరణలోకి వస్తోందని, సింగరేణి వ్యాపార విస్తరణ, సుస్థిర భవిష్యత్ కోసం ఇది ఎంతగానో దోహదం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్కమల్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అపార బొగ్గు నిల్వలతో థర్మల్ విద్యుత్కు నిలయంగా.. రాజస్థాన్ రాష్ట్రం సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా దేశంలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నాయన్నారు. పురోగతి పంథాలో సాగుతున్న ఈ రెండు రాష్ట్రాలు తమ భౌగోళిక పరిస్థితులను అవకాశాలుగా మలచుకోవడానికి పరస్పర సహకారంతో ముందుకు రావడంతో దేశ ఇంధన రంగంలో విప్లవాత్మకమైన మార్పునకు శ్రీకారం చుట్టినట్లు అయిందన్నారు.

తెలంగాణ - రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో ఈ ఒప్పందం కీలకంగా మారనుందన్నారు. ఇరు సంస్థలు జాయింట్ వెంచర్ కంపెనీగా ఏర్పడి 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ను, 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేయనున్నాయని, పెరుగుతున్న దేశ విద్యుత్ అవసరాలకు ఈ ఒప్పందం ఎంతో దోహదపడనున్నదని పేర్కొన్నారు. ముఖ్యంగా వినియోగదారులకు చవకైనా విద్యుత్ను అందించగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం ఈ ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజస్థాన్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ ఇప్పటివరకు తమ రాష్ట్ర విద్యుత్తు శాఖ కోల్ ఇండియా అనుబంధ సంస్థలతో మాత్రమే ఇటువంటి ఒప్పందాలు చేసుకొందని, ఇప్పుడు దక్షిణాదిలో ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థగానే కాక థర్మల్, సోలార్ విద్యుత్ రంగాలలో అనుభవం ఉన్న సింగరేణితో ఒప్పందం కుదరడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. సింగరేణికి గల అనుభవం రీత్యా ఒప్పందంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులతో పాటు రానున్న కాలంలో మరిన్ని కొత్త ప్రాజెక్టులు కూడా సింగరేణితో కలిసి పని చేయడానికి తమ రాష్ట్ర విద్యుత్ శాఖ సానుకూలంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ రాష్ట్ర ఇంధన శాఖ అడిషన్ చీఫ్ సెక్రటరీ శ్రీ అలోక్, తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో సీఎండీ శ్రీకృష్ణ భాస్కర్, సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్, సింగరేణి డైరెక్టర్ శ్రీ డి.సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఒప్పంద వివరాలు ఈ విధంగా ఉన్నాయి ఈ ఒప్పందం ప్రకారం 1,600 మెగావాట్ల (2%ఇ%800మె.వా) థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతోపాటు 1,500 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. మొత్తం పెట్టుబడిలో సింగరేణి సంస్థ 74 శాతం వాటాను, రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ 26 శాతం వాటాను చెల్లించనున్నాయి. రాజస్థాన్ ప్రభుత్వం తన వాటా కింద చెల్లించాల్సిన 26 శాతం ధనాన్ని సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు అవసరమైన స్థలాలు, మౌలిక సదుపాయాల రూపంలో కాగా, సింగరేణి తన వాటాగా అంగీకరించిన 74 శాతాన్ని ధన రూపంలో చెల్లించనుంది. ప్లాంట్ల ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని అన్ని రకాల అనుమతులతో సింగరేణికి ఆ రాష్ట్ర ప్రభుత్వం అప్పగించనున్నది. ఈ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తు కొనుగోలుకు సంబంధించి డిస్కములతో ఒప్పందాలు (పీపీఏ) తదితర అంశాలను రాజస్థాన్ ప్రభుత్వ విద్యుత్ శాఖ వారు చేపట్టనున్నారు. పరస్పర అవగాహనతో లాభదాయకంగా ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తారు.

**ఒక్కసారిగా మారిపోనున్న సింగరేణి ముఖచిత్రం**

సింగరేణి సంస్థ ఇప్పటివరకు కేవలం తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై తన బొగ్గు ఉత్పత్తి మరియు థర్మల్, సోలార్ రంగాలలో అడుగు పెట్టి విద్యుత్ ను ఉత్పత్తి చేస్తోంది. ప్రస్తుతం 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద ఏర్పాటు చేయగా అదే ప్రదేశంలో మరో 800 మెగా వాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. అలాగే ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న సింగరేణి సంస్థ 2026 నాటికి 450 మెగావాట్లకు పైగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి బొగ్గు సంస్థల్లో నెట్ జీరో కంపెనీగా నిలవాలని ప్రణాళికా బద్ధంగా ముందుకుపోతుంది. వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ వద్ద ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే ప్రాజెక్టును చేపట్టింది. ఇది మరో 30 రోజుల్లో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించనుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఇదే ప్రాంతంలో 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించి ఆ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు కొనసాగిస్తుంది. ఇదిలా ఉండగా ఈరోజు రాజస్థాన్ ప్రభుత్వంతో చేసుకుంటున్న 3,100 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక ప్రాజెక్టుల ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలవనుంది.

రాష్ట్ర ప్రభుత్వం అంగీకారంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవతో, సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఈ ఒప్పందం కోసం గత ఏడాదికాలంగా ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఆయన రాజస్థాన్ రాష్ట్రాన్ని సందర్శించి సోలార్ ప్లాంట్లకు అనువైన ప్రదేశాలను అన్వేషించి రావడం జరిగింది. సింగరేణి సంస్థకు పటిష్టమైన ఆర్థిక పునాది మరియు భవిష్యత్తును కల్పించడం కోసం ఈ ఒప్పందం కీలకంగా మారనుంది.

-చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్

# రాష్ట్రంలో యాసంగి పంట సాగుకు సరిపడ సాగు నీరు

**హైదరాబాద్, మార్చి 03, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో యాసంగి పంట సాగుకు సరిపడ సాగు నీరు అందించాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యాసంగి సీజన్ పంట సాగు, రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు చేపట్టిన కార్యక్రమాలపై సమీక్షించారు. యాసంగి పంటలకు నీటి నిర్వహణ సమర్ధవంతంగా జరిగేలా కలెక్టర్లు చాలా అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. గతేడాదితో పోలిస్తే నికర సాగు విస్తీర్ణం పెరిగినప్పటికీ నీటి వనరులలో నీటి లభ్యత చాలా సౌకర్యంగా ఉందని, యాసంగి సీజన్‌ను బాగా చూసుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. రాబోయే పది రోజులలో విద్యుత్, నీటి సరఫరాను జాగ్రత్తగా సమన్వయం చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో ప్రస్తుత పరిస్థితి సౌకర్యవంతంగా ఉందని ఆమె తెలిపారు. జిల్లాలో స్థానిక సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు మండల స్థాయి బృందాలను ఏర్పాటు చేయాలని, క్షేత్ర స్థాయిలో సమర్ధవంతమైన నిర్వహణ ఉండే విధంగా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలన్నారు. రాష్ట్రంలో నీటి



నిల్వలు, విద్యుత్ సరఫరా తగినంత పరిమాణంలో ఉన్నాయని రైతులకు అవగాహన కల్పించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు.

రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లను సీనియర్ అధికారులు సందర్శించిన తర్వాత భోజన, ఇతర మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారంలో సత్ఫలితాలపై సీఎస్ సంతోషం వ్యక్తం చేస్తూ, జిల్లా కలెక్టర్లను అభినందించారు. విద్యార్థులకు మెరుగైన సదుపాయాలను కల్పించేందుకు ఉత్తమ పద్ధతులను ఎంచుకోవాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సమయానుకూల కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్లను సి.ఎస్ కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుంటే ఆందోళన తప్పవు

## బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



**కూకట్‌పల్లి, మార్చి 03, (నవభూమి ప్రతినిధి) :** ఇంటర్ మీడియట్ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుంటే ఆందోళన తప్పవని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా విద్యార్థులు పరీక్షలు రాయకుండా హాల్ టికెట్ ఇవ్వట్లేదు అని విద్యార్థులు ఇచ్చిన సమాచారం మేరకు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ స్థానిక బీజేవైఎం నాయకులు తో కలిసి వివిధ కార్పొరేట్, ప్రవేట్ కళాశాలల యజమాన్యాలను కలిసి హాల్ టికెట్లు ఇవ్వాలని కోరి విద్యార్థులకు హాల్ టికెట్ ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుతో ఆడుకోకుండా పరీక్షలు సజావుగా వ్రాసే విధంగా ఫీజుల కోసం హాల్ టికెట్లు ఆపకుండా, విద్యార్థులకు సహకరించాలన్నారు. ఏ ఒక్క విద్యార్థికి హాల్ టికెట్ ఆపకుండా ప్రతి ఒక్కరికి ఇవ్వాల్సిందిగా యజమాన్యాలను కోరారు. లేని పక్షంలో కళాశాలల ముందు ఆందోళన కార్యక్రమాలు తప్పవని ప్రవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాల యజమాన్యాలను హెచ్చరిస్తున్నాం అన్నారు. ఏ ఒక్క విద్యార్తికి హాల్ టికెట్ ఇవ్వకుండా యాజమాన్యం ఇబ్బంది పెడితే 8008000724 నెంబర్ ను సంప్రదించాలన్నారు. ఇంటర్ పరీక్షలు రాస్తే ప్రతి విద్యార్థికి ఆల్ ద బెస్ట్ చెప్తున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్లు సాయి, రామకృష్ణ, ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు ఎత్తరి రమేష్, సురేష్, హరిప్రసాద్, హుస్సేన్, చందు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన సర్వే వైఫల్యానికి ప్రభుత్వానిదే బాధ్యత

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ



**కూకట్ పల్లి, మార్చి 03, (నవభూమి ప్రతినిధి) :** రాష్ట్రం లో చేపట్టిన కుల గణన సర్వే వైఫల్యానికి కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యతని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ అన్నారు. సోమవారం కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీ లోని వారి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో పాల్గొనని 3.56 లక్షల కుటుంబాల కోసం, ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు నిర్వహించిన బీసీ కుల గణన సర్వేలో ఎంత మంది పాల్గొన్నారో వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కుల గణన సర్వేపై విస్తృత ప్రచారం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు సర్వే దరఖాస్తు ఫారాలు హొటల్ లో పేపర్ ప్లేట్లుగా, ప్రభుత్వ కార్యాలయంలో చిత్తు కాగితాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొట్టే వేణు, రాహుల్ తేజ, తెల్ల చంద్రశేఖర్, దండే శ్రీకాంత్, కొట్టే మహేష్, వీరు, నర్సింగ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలి

- గోదావరిలో తెలంగాణ నికర జలాల వాటా తేల్చాలి
- పాలమూరు-రంగారెడ్డి, సీతారామ, సమ్మక్క సాగర్ ప్రాజెక్టులకు క్లియరెన్స్‌లు ఇవ్వండి
- తెలంగాణ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేయండి
- జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి





**హైదరాబాద్, మార్చ్ 3, నవభూమి ప్రతినిధి-** కృష్ణా నది జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కృష్ణా నది పరివాహకంలో సుమారు 70 శాతం తెలంగాణలో ఉంటే కేవలం 30 శాతం మాత్రమే ఏపీలో ఉన్నందున కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. గోదావరికి సంబంధించి తెలంగాణ వాటా నికర జలాలు తేల్చిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాలని కేంద్ర మంత్రి పాటిల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీలో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సోమవారం సాయంత్రం భేటీ అయ్యారు. కృష్ణా, గోదావరి నది జలాలకు సంబంధించి తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలోనూ ఆయా వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలియజేశారు. కృష్ణా పరివాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) పక్షపాతంగా ఆంధ్రప్రదేశ్‌కు 66, తెలంగాణకు 34 శాతం నీటి కేటాయింపులు చేసిందని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఏళ్లుగా తాము నష్టపోతున్నామని, ఈ ఏడాది సైతం ఆంధ్రప్రదేశ్ తమకు కేటాయించిన మొత్తానికి మించి నీరు తరలించుకుపోయిందన్నారు. ఇక ముందు తమ వాటాకు మించి కృష్ణా నది నీటిని ఏపీ తరలించుకొని పోకుండా చూడాలన్నారు. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలకు సంబంధించి వెంటనే టెలీ మెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే అందుకయ్యే మొత్తాన్ని తామే భరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి తెలియజేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2022లోనే డీపీఆర్ సమర్పించినా అనుమతుల్లో ఆలస్యం చేస్తున్నారని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. అదే సమయంలో న్యాయస్థానాల పరిధిలోని అప్పర్ భద్రకు మాత్రం అనుమతులు ఇచ్చారన్నారు. సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ బ్యారేజీలకు మాత్రం అనుమతులు ఇవ్వలేదన్నారు. ఈ మూడు ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), సాంకేతిక సలహా మండలి (టీఏసీ) నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన పథకానికి రూపకల్పన చేసిందని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ పథకానికి సంబంధించి ఏపీ ప్రభుత్వం కేంద్ర జల సంఘం, గోదావరి నది యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), కేఆర్ఎంబీల నుంచి ఎటువంటి అనుమతి పొందలేదన్నారు. గోదావరిపై తాము చేపట్టిన సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటి వరకు అనుమతులు ఇవ్వలేదన్నారు. గోదావరి నదిలో తెలంగాణకు సంబంధించి నికర జలాల వాటాలు తేల్చాలని, గోదావరిపై తెలంగాణ చేపడుతున్న ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. అలా చేయకపోతే ఆయకట్టు స్థిరీకరణ పేరుతో తాము నష్టపోతామని, కృష్ణా డెల్టా ఆయకట్టును చూపి కృష్ణా జలాల్లో తెలంగాణకు నష్టం చేశారని ఆయన గుర్తు చేశారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉన్న అపెక్స్ కౌనిల్స్‌లోనూ ఏపీ గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ఎటువంటి చర్చ జరగలేదని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో తాము ఏమాత్రం రాజీపడబోమని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పాలమూరు- రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతల, మోడి కుంట వాగు, చనాఖా కొరటా బ్యారేజీ (డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్), చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకాలకు సత్వర సాగు నీటి ప్రయోజన పథకం (ఏఐబీపీ).. పీఎంఆర్‌పీ 2024 కింద తగిన ఆర్థిక సహాయం అందజేయాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సాగు నీటి ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేసేందుకు మౌలిక వసతుల అభివృద్ధి కింద 50 సంవత్సరాలు పాటు వడ్డీలేని రుణాలు తెలంగాణకు ఇవ్వాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి అభ్యర్థించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని, ముంపునకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ఈఎన్సీ (ఓ అండ్ ఎం) విజయ్ భాస్కర్ రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు

# అసంపూర్తిగా మిగిలిపోయిన అభివృద్ధి పనులను త్వరలో చేపడుతాం

- పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

**కూకట్ పల్లి, మార్చి 03, (నవభూమి ప్రతినిధి) :** అసంపూర్తిగా మిగిలిపోయిన అభివృద్ధి పనులను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మొగులమ్మ బస్తీ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మొగులమ్మ బస్తీ కాలనీ వాసులు మాట్లాడుతూ మొగులమ్మ బస్తి కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని తెలిపారు. కాలనీలో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్ల ను వేయాలని మరియు అసంపూర్తిగా మిగిలిపోయిన యూజిడి పనులు చేపట్టాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, విధి దీపాలను వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ త్వరలోనే కాలనీ లో పర్యటిస్తానని, మొగులమ్మ బస్తి కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల



సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, యూజీడి పనులు అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామన్నారు. డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామన్నారు. మంచి నీటి సరఫరా లో అంతరాయం లేకుండా మెరుగైన మంచినీటి సరఫరా చేయాలని, అవసరమున్న చోట మంచి నీటి సరఫరా సమయం పెంచాలని, తక్కువ ప్రెజర్ తో వచ్చే చోట తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మొగులమ్మ బస్తి నాయకులు జాన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.


# అక్రమ అనుమతులు రద్దు చేసి,సీల్ వేసినా, దర్జాగా నిర్మాణం పూర్తి కమర్షియల్ కిరాయికి ఇవ్వడానికి టు లెట్- సహకరిస్తున్నారని టౌన్ ప్లానింగ్, డిప్యూటీ కమిషనర్‌పై ఫిర్యాదు












**కుత్బుల్లాపూర్ – మార్చి3: ( నవభూమి ప్రతినిధి)** జీడిమెట్లనాలఫాక్స్ సాగర్ నాలాపై ఆక్రమించుకొని అక్రమ అనుమతులు రద్దు చేసిన జిహెచ్ఎంసి అధికారులు, పైగా సీల్ వేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు సీలు తొలగించి దర్జాగా నిర్మాణం పూర్తి చేసి, కమర్షియల్ నిర్మాణం చేసి కిరాయిలకి ఇవ్వడానికి టు లెట్ పెట్టిన పూర్తిగా సహకరిస్తున్న కుత్బుల్లాపూర్ టౌన్ ప్లానింగ్ డిప్యూటీ కమిషనర్ వైఖరిపై ఫిర్యాదు చేయడం జరిగింది.

# దర్భ భాస్కరమ్మ అవార్డు స్వీకరించిన ఆమె తనయ లక్ష్మీ సుహాసిని

**హైదరాబాద్ 03, మార్చి ( నవభూమి) :** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అక్షర యాన్, సీతాస్, అభిజ్ఞ భారత్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్ర భారతి వేదికగా నిర్వహించిన జాతీయ సాహిత్య సదస్సులు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రెండు తరాలుగా రచయితలైన వారిని ఆహ్వానిస్తూ తల్లి పేరు మీద పిల్లలకు అవార్డులు అందజేశారు. ఈ వేదికపై ప్రముఖ పత్ర చిత్రకారిణి రచయిత్రి లక్ష్మీ సుహాసినికి గౌరవ సత్కారం ఏర్పాటు చేశారు. లక్ష్మి సుహాసినికి వారి తల్లి దర్భ భాస్కరమ్మ పేరు మీద అవార్డును అందజేశారు. వీరితోపాటు మరో కొంత మందికి ఇదే వేదికపై రచయిత్రులైన మాతృమూర్తుల పేర కుమార్తెలకు ఈ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మి సుహాసిని మాట్లాడుతూ తన తల్లి దర్భ భాస్కరమ్మ 60 ఏళ్లకు ముందే అభ్యుదయ భావాలతో సమాజంలోని రుగ్మతలను అధిగమించగలిగే రచనలు చేశారని, వారి పేరు మీద అవార్డు తీసుకోవడం ఒక తనయిగానే కాక ఓ సాహిత్యకారిణిగా గర్వంగా భావిస్తున్నానని తెలియజేశారు. ఇప్పటికే గత తరం తల్లులు కాకుండా వారి బిడ్డలు కూడా చక్కని రచనలు చేసి పుస్తకాలు కూడా ప్రచురించి ఉన్నారని అటువంటి ఒక 19 మందిని ఒకచోట చేర్చి ఇలా గౌరవించిన అక్షయ సితాస్ అభిజ్ఞ భారత్ సంస్థలు సాహిత్య రంగానికి గొప్ప ప్రోత్సాహం అందజేశారని అమె కొనియాడారు. గౌరవ అతిథులలో తాను ఒకరిగా ఉండడం తన మాతృమూర్తికి ఈ గౌరవం దక్కడం ఎనలేని సంతృప్తి ఇచ్చిందని తనకిది అరుదైన గౌరవంగా ఆమె పేర్కొన్నారు. నవల రచయిత్రి త్రిభాషా వేత్త సాహితీవేత్త, అనువాదకురాలు డివి రమణి సాహిత్యం పై రచయిత్రి ఆమె సోదరీ లక్ష్మి సుహాసిని ఈ సదస్సులో పత్ర సమర్పణ చేశారు. ఈ సదస్సులో డివి రమణ సాహిత్యంలోని విస్తృతి, స్వరూప విశ్లేషణతో కూడిన చక్కని పత్రాన్ని లక్ష్మి సుహాసిని అందించారు బాల్యం నుండి నృత్యకారిణిగా



క్రీడాకారిణిగా ఉన్న ఆమె స్వయం కృషితో వివాహ అనంతరం 3 ఎం ఏ ల వరకు ఎలా స్వయం కృషితో చదువుకుని పైకి వచ్చారు లక్ష్మి సుహాసిని వివరించారు

# కుమారి లావణ్యను పరామర్శించిన బీసీ కమిషన్ చైర్మన్

**హైదరాబాద్, మార్చ్ 3, నవభూమి ప్రతినిధి–** గురుకుల రెసిడెన్షియల్ స్కూల్ తరపున బాధితురాలికి లక్ష రూపాయల చెక్ అందజేత రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, లక్ష్మీగూడా గ్రామం, వాంబే కాలనీలో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ, రాజామహేంద్ర క్యాంపస్, చంద్రాయన్‌గుట్ట, ఇబ్రహీంపట్నంలో చదువుతున్న కుమారి గడ్డ లావణ్య 9-11-2024 తేదీన మనస్థాపముతో హాస్టల్ టెర్రస్ పైనుంచి కిందకు దూకడంతో ఆమెకు తీవ్ర గాయాలు అయి నడుము విరిగి, రెండు కాళ్లు నడవలేని పరిస్థితిలో ఉన్న విషయాన్ని తెలుసుకొని బీసీ కమిషన్ ఈరోజు వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈరోజు బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్ మరియు సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, సభ్యురాలు రంగు బాలలక్ష్మి జరిగిన సంఘటన గురించి బాధితురాలు నుంచి వివరాలు తీసుకోవడం జరిగింది. బాధితురాలు గడ్డ లావణ్య మాట్లాడుతూ తాను పదవ తరగతి చదువుతున్నానని, పాఠశాలలో మహిళా ఉపాధ్యాయురాలు తనను చులకనగా చూశారని తెలిపింది. దీంతో ఈ విషయాలన్నీ తల్లిదండ్రులకు చెప్పలేక, ఆవేదనతో నేను పాఠశాల అంతస్తు నుంచి కిందికి దూకి ఆత్మహత్య ప్రయత్నం చేశానని తెలిపింది. ఛైర్మన్ వాళ్ళ అమ్మా నాన్నలతో మాట్లాడుతూ ఆరోగ్య పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందని కనుక్కున్నారు. వారు తెలుపుతూ ఫిజియోథెరపీ అయితుందని కోలుకోవడానికి ఆరు నెలలు నుంచి ఏడాది పడుతుందని అన్నారు.

ఈ సందర్భంగా రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ కె.శ్రీలత పాఠశాల తరపున లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది.

కమిషన్ ఛైర్మన్ సభ్యులు సంబంధిత డిఎంహెచ్ఓ డిప్యూటీ డిఎంహెచ్ఓలతో మాట్లాడుతూ... లావణ్య ఆరోగ్యం పూర్తిగా మెరుగుపడే విధంగా ఒక ఫిజియోథెరపీ డాక్టర్‌ని, హాస్పిటల్ వెళ్ళడానికి అంబులెన్స్ అలాగే మందుల ఏర్పాట్లని చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డిఎంహెచ్ఓ విజయలక్ష్మి, మదిలేటి ఆర్సిఓ కేశవ్ రామ్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ పాల్గొన్నారు. మైలార్ దేవ్‌పల్లి పోలీస్ వారు బందోబస్తు ఏర్పాటు చేశారు









# విశ్వవిద్యాలయ పరిపాలనను సమర్థంగా నిర్వహించడమే లక్ష్యం

- జేఎన్టీయూ హెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి
- జేఎన్‌టియు హెచ్‌లో బోధనేతర సిబ్బందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం ప్రారంభం
- మార్చి 3 నుండి మార్చి 6, వరకు కూకట్‌పల్లి క్యాంపస్‌లో కొనసాగనున్న శిక్షణ కార్యక్రమం



**కూకట్ పల్లి, మార్చి 03, (నవభూమి ప్రతినిధి) :** వృత్తిపరమైన సామర్థ్యాన్ని పెంచి, విశ్వవిద్యాలయ పరిపాలనను మరింత సమర్థంగా నిర్వహించడమే లక్ష్యమని జేఎన్టీయూ హెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషెన్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం జేఎన్‌టీయూ హెచ్‌లో నిర్వహించిన బోధనేతర సిబ్బందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని ఆయన తో పాటు ప్యాట్రన్లు డా. కె. విజయ కుమార్ రెడ్డి, డా. కె. వెంకటేశ్వరరావు లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా టి. కిషెన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అధికారిక కమ్యూనికేషన్, నోట్ తయారీ (డ్రాఫ్టింగ్), పరిపాలనా నైపుణ్యాల ప్రాముఖ్యతను వివరించారు. అధికారిక పత్రాలు స్పష్టంగా, నిర్దిష్టంగా, సందేహాలకు తావులేని విధంగా రాయడం ఎంత ముఖ్యమో ఆయన వివరించారు. యూజిసి –మాలవ్య మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో





నిర్వహిస్తున్న మార్చి 3 నుండి మార్చి 6, వరకు కూకట్ పల్లి క్యాంపస్ లో ఈ శిక్షణ కొనసాగనుందన్నారు. కంప్యూటర్ నైపుణ్యాలు, ఆడిట్ సమాధానాలు, బడ్జెట్, ఖర్చుల నిర్వహణ, కొనుగోలు విధానాలు (ప్రొక్యూర్‌మెంట్ ప్రాసెస్), సేవా నియమాల అవగాహన, పే ఫిక్సేషన్, పెన్షన్ లెక్కలు, ఆర్టీఐ వంటి పరిపాలనా వ్యవహారాలు ఈ నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం ద్వారా బోధనేతర సిబ్బందికి అవసరమైన నైపుణ్యాలను అందించడం జరుగుతుందన్నారు.

# సీసీ కెమెరాలు నేరస్థులపై గట్టి నియంత్రణ సాధించడానికి ముఖ్యమైన సాధనం

## బాలానగర్ ఏసీపీ హనుమంతరావు

## రాజు కాలనీలోని ఎలిమ్ ఏం.బి చర్చ్ కమిటీ ఆధ్వర్యంలో సిసి టీవీల ప్రారంభోత్సవం





**కూకట్ పల్లి, మార్చి 03, (నవభూమి ప్రతినిధి) :** సీసీ కెమెరాలు నేరస్థులపై గట్టి నియంత్రణ సాధించడానికి ముఖ్యమైన సాధనమని బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు అన్నారు. సోమవారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రాజు కాలనీ లోని ఎలిమ్ ఏం.బి చర్చ్ కమిటీ వారు ఏర్పాటు చేసినా 13 సీసీటీవీ కెమెరాలను సీఐ నర్సింహా రాజు తో కలసి ఏసీపీ హనుమంతా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడుతూ నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్న బాలానగర్ పోలీసుల పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. ప్రస్తుతం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో దోపిడీ, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే విధంగా భద్రతాపరమైన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమైందన్నారు. ప్రతి ఇంటి యజమాని సీసీటీవీ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగా భద్రతను మెరుగు పరచుకోవాలని సూచించారు. సీసీ టీవిలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధిస్తాయని, వాటి ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ..ప్రస్తుత పరిస్థితుల్లో అనుమానాస్పద వ్యక్తులు, సంఘవిద్రోహ శక్తులు స్థానికంగా సంచరిస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండడం ఏంతో అవసరం అన్నారు. ఏమైనా అనుమానిత వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు డయల్ 100 లేదా 9490617444 సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాంనారాయణ్, చర్చ్ కమిటీ సభ్యులతో పాటు కమిటీ సభ్యులు జైపాల్, జ్యోతి బాబు, పరంజ్యోతి (సోను), సందీప్, రవి కుమార్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు సహచర ఎంపీలకు సత్కారం

**హైదరాబాద్, మార్చ్ 3, నవభూమి ప్రతినిధి–** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సహచర ఎంపీలు బీద మస్తాన్ రావు,సుభాశిష్ కుంతియాలను శాలువాలతో సత్కరించారు.ఎంపీ రవిచంద్రకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మస్తాన్ రావు,ఒడిషా నివాసి కుంతియాలు రాజ్యసభ సభలో సహచర సభ్యులు.సోమవారం మధ్యాహ్నం ఎంపీ వద్దిరాజు బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించారు.

# శ్రీ విజయదుర్గ అమ్మవారి వార్షికోత్సవం

## ■ దర్శించుకున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్





**శేరిలింగంపల్లి–నవభూమి ప్రతినిధి, మార్చి 3:** మియాపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనారాయణ ఎస్టేట్స్ వద్ద గల శ్రీ విజయదుర్గ అమ్మవారి ఆలయ 18వ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. సోమవారం మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త కొణిదెన కృష్ణారావు, విజయ లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వార్షికోత్సవ వేడుకలు, పూజా కార్యక్రమాలు యాజ్ఞిక బ్రహ్మ శేషభట్టరు రామకృష్ణమాచార్యులు, అర్చకులు వెంకటేశ్వర ఆచార్యులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుపుతున్నారు. మొదటి రోజున గణపతి పూజ, అమ్మవారికి పంచామృతాభిషేకం, పార్వతీ పరమేశ్వరుల ఎదుర్కోలు, ప్రసాద వితరణ గావించారు. మంగళవారం ఉదయం 10 గంటలకు శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణం, మధ్యాహ్నం ఒంటి గంటకు అన్న సమారాధన గావించబడుతుందని ఆలయ ధర్మకర్త కృష్ణారావు తెలిపారు. అమ్మవారి వార్షికోత్సవంలో రామచంద్రన్, పవన్ కుమార్, సురేంద్ర బాబు, రాంబాబు, మల్లిక, ఉమ, సంతోష్, అవినాష్, భక్తులు, పాల్గొన్నారు.

# లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్‌లో వాలెడిక్టరీ ప్రోగ్రామ్

**దిల్‌సుఖ్‌నగర్–నవభూమి ప్రతినిధి:**లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ విద్యను కేవలం పాఠశాల పాఠాలకు పరిమితం చేయకుండా, చరిత్రను తీర్చిదిద్దడం, నైతిక విలువలను పెంపొందించడం, మరియు విద్యార్థులను విజయవంతమైన భవిష్యత్తుకు సిద్ధం చేయడం అనే లక్ష్యంతో ముందుకు సాగుతుంది. వాలెడిక్టరీ ప్రోగ్రామ్ 2024–25 సందర్భంగా, మేము 10వ తరగతి విద్యార్థుల ప్రతిభను మాత్రమే కాదు, వారిలో వచ్చిన ఎదుగుదల, సహనం మార్పును గర్వంతో జరుపుకుంటున్నామని చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

**26 ఏళ్ల విశ్వాసయోగ్యమైన విద్యా వారసత్వం**

ఇప్పటికే ఇరవై ఆరు సంవత్సరాలుగా, లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ విద్యా రంగంలో నాణ్యత, నైపుణ్యం సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉంది. ప్లేగ్రూప్ నుంచి 10వ తరగతి వరకు, మేము విద్యార్థులను జ్ఞానం, నైపుణ్యాలు మరియు ఆత్మవిశ్వాసంతో సమృద్ధిగా తీర్చిదిద్దుతూ, వారి జీవిత గమ్యాన్ని ఆకృతీకరిస్తున్నాం.

13 సంవత్సరాలుగా, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ విద్యార్థులను నర్సరీ నుండి 10వ తరగతి గమ్యం వరకు విజయవంతంగా దారి చూపించే ఆదర్శ విద్యా సంస్థగా ఎదిగింది. డైరెక్టర్ శ్రీమతి కొమటిరెడ్డి మంజుల రాణి విద్యా ప్రాముఖ్యతను వివరిస్తూ "10వ తరగతి ఒక తరగతి మాత్రమే కాదుబీ ఇది జీవితానికి బలమైన పునాదిగా నిలుస్తుంది. ఈ దశలో విద్యార్థులు నేర్చుకునే విలువలు, క్రమశిక్షణ విద్య రేపటి నాయకులను, ఆవిష్కర్తలను, విజేతలను తయారు చేస్తుంది." అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్, హైదరాబాద్ ఛైర్మన్, కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి,గౌరవ అతిథిగా శ్రీమతి కొమటిరెడ్డి మంజుల రాణి, డైరెక్టర్‌గాప్రత్యేక ఆహ్వానితులు: శ్రీమతి మాధవి, వైస్ ప్రిన్సిపల్, మా గురువులు, గర్వించిత తల్లిదండ్రులు మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

**భవిష్యత్ విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రేరణ**

10వ తరగతి తర్వాత మా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడం మరియు వివిధ రంగాల్లో నాయకులుగా ఎదగడం మాకు గర్వకారణం. ఇది మా విద్యా పద్ధతి, నిపుణులైన బోధనాధ్యాయులు విలువల ఆధారిత విద్యా విధానానికి నిదర్శనం.

మా పిల్లల భవిష్యత్తు కోసం ఉత్తమ విద్యను అందించాలనుకునే తల్లిదండ్రులకు, లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ సరైన ఎంపిక:

**నైతిక విలువలతో కూడిన విద్యా విధానం**

రాష్ట్ర స్థాయిలో టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థుల విజయ పరంపర ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే నైపుణ్యం తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల మధ్య సమర్థమైన భాగస్వామ్యంతో నైతిక విలువలతో కూడిన విద్యా విధానం అందించవచ్చన్నారు.



# ఘనంగా లోటస్ ల్యాప్ థింక్ రూమ్ డే వేడుకలు

**దిల్‌సుఖ్‌నగర్–నవభూమి ప్రతినిధి:**బోడుప్పల్ లోని లోటస్ ల్యాప్ పాఠశాలలో పాఠశాలలో సోమవారం నాడు P.G-2,PP-1,PP%-2 విద్యార్థులకు లోటస్ లాప్ థింక్ రూమ్ డే వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లోటస్ ల్యాబ్ విద్యాసంస్థల చైర్మన్ తెలంగాణ గ్రీన్ స్కూల్స్ అంబాసిడర్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ జాతీయ సలహాదారు విద్యారత్న లయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ థింక్ నుండే వేడుకలు అనేది ఒక ప్రత్యేకమైన దినోత్సవం దీనివలన పిల్లలలో ఆలోచన శక్తిని ప్రోత్సహించడం సృజనాత్మకతను మెరుగుపరచడం మరియు కొత్త ఆలోచనలను పంచుకోవడంపై దృష్టి కేంద్రీకరించడం జరుగుతుందని తెలియజేశారు.

ఈ సందర్భంగా%ూ+%.2 విద్యార్థులు పండ్లు కూరగాయలు జంతువుల వేషధారణలతో వచ్చి ఆహుతులను అలరించడం జరిగింది. విద్యార్థులు ఏ వేషధారణలతో వచ్చారు ఆ అంశాలకు సంబంధించిన విషయాలను వివరించడం జరిగింది. విద్యార్థులు కూరగాయల దుకాణం పెట్టి కూరగాయలు పేర్లను తెలియజేయడం జరిగింది.

–2 విద్యార్థులు సెన్స్ ఆర్గాన్స్ గురించి వివరించడం జరిగింది. మరియు జంతువులు వాటినివాసాల గురించి తెలియజేయడం జరిగింది .ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ లోటస్ లైఫ్ పాఠశాలలో తమ పిల్లలు చదవడం తమకు చాలా సంతోషంగా ఉందని, అందుకు తాము చాలా గర్వపడుతున్నామని తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా పిల్లలు ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లోటస్లా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి ఇన్చార్జి షాను ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.





